...బాక్స్ నెం. 2007, ఫైర్ ఫాక్స్. వి.ఏ. 22031.

# పర్ణశాల పండుగ (The Feast of Tebernacles)

...జాయిసీ మోరీస్ By Joyce Morris 07/19/1998

...నీ యెడల దేవుని ...త్యమైన ప్రణాళిక యేదో దానిని ... తెలుసుకోవాలని దేవుడు ...చున్నాడు. ఆయన ఇప్పుడు ... చేయుచున్నాడో దానిని నీవు ...సుకోవాలని ఆయన ...చున్నాడు. ఆయనలో నీవు ...ఉన్నావో దానిని నీవు అర్థం ...కోవాలని దేవుడు కోరుచున్నాడు. ...న ఎవ్వరినీ విడిచిపెట్టే వాడు ...నే విషయాన్ని కూడా నీవు ...సుకోవాలని ఆయన కోరు...న్నాడు.

**నిజానికి ఆయన అన్ని ...లైన ఆదేశాలను మనకు ...న్నాడు, ఆయన ఓడ తలుపు ...వేసినప్పుడు మనలో ...కి మినహాయింపు ఉండదు.** ...డు ప్రతి దానిని చాలా ...ంగాను సులభంగాను ...రు చేశాడు మరియు మనకు ...న దాని విషయమై మనము ...త కలిగి ఉండాలి. **ఇది ...త కలిగి లెక్క చెప్పవలసిన ...యము అని దేవుడు మాకు ...డు చేశాడు.నీకు తెలిసిన బాధ్యత నీకు ఉంది** ( నీకు తెలియని దాని విషయమై కాదు నీకు తెలిసిన దాని విషయమై నీవు లెక్కచెప్పవలసి ఉంది). "గుడారాల పండుగ" లేదా పర్ణశాలల పండుగ గురించి దేవుడు మాతో మాట్లాడుచున్నాడు కావున మిమ్మల్ని వాక్యములోనికి తీసుకుని వెళ్లి గుడారాల పండుగ అనగా యేమిటో మీకు వివరిస్తాను. దీనిని గూర్చి మీరు అర్థం చేసుకుని, దీనిని మీరు అనుభవించాలని తండ్రి కోరుచున్నాడు. పాత నిబంధనకు వెళ్లినట్లయితే, దేవుడు ఇశ్రాయేలీయులకు ఏడు పండుగలను ఇచ్చాడు. వారు వాటిలో పాలి భాగస్థులు కావాలని. ఈ ఏడు పండుగలలోని ప్రతి ఒక్కటి ఒక ప్రత్యేకమైన ఉద్దేశ్యమును, అర్థాన్ని కలిగి ఉంది. వీటిలోని ప్రతి ఒక్క పండుగ యేసుక్రీస్తును, దేవుని రాజ్యాన్ని సూచిస్తున్నాయి. వీటిలోని ప్రతి ఒక్క దానిని కూడా మానవుడు తన ఆత్మీయ జీవితంలో అనుభవించాలని దేవుడు కోరుచున్నాడు. ఇశ్రాయేలు వలె ఈ ...

అనుభవించడం మొదలు పెట్టినప్పు... దైవసంబంధమైన పరిపూర్ణతకు గు... ఉంటుంది. వీటి అన్నిటిలోను ప... పండుగ చాలా ప్రాముఖ్యమైనది - ... ఎందుకింత ప్రాముఖ్యత ఉంది అని ... ఆశ్చర్యపోతూ ఉండేదాన్ని. వాక్యమ... దేవుడు నాకు చూపించినదేమనగా, ... గుడారాల పండుగలో అన్ని దేశాల ... కూడుకుంటారు.

ఇప్పుడు సంఘము క్రీస్తు... ప్రాయశ్చిత్తమునకు సాదృశ్యమ... ఉన్నటువంటి పస్కా పండుగ... అనుభవిస్తోంది. పరిశుద్ధాత్మ... బాప్తిస్మము పొందేటటువంటి పెంతెకొ... పండుగను వారు అనుభవిస్తున్నా... పరిశుద్ధతకు సాదృశ్యమైనటువంటి ... పర్ణశాలల పండుగను వా... అనుభవించలేదు. వారు ఇంకను ... పండుగ యొద్దకు రాలేదు. ... సంపూర్ణముగా యేసుక్రీస్తు యొ... ప్రభుత్వము క్రిందకు వచ్చేటటువం... పండుగే ఈ పర్ణశాల పండుగ. ... జీవితంలో ప్రతి ఏరియాల... సంపూర్ణంగా దేవుని గుర్తించగలిగే ... రావడమే ఈ పర్ణశాలల పండుగ.

లేవీ కాండము 23...

మాట్లాడుచూ ఇశ్రాయేలీయులతో ఆయన పండుగలను గూర్చి వారికి ప్రకటించమని చెప్పుచున్నాడు. వారు పరిశుద్ధ సంఘముగా కూడుకోవాలని ప్రతి పండుగను వారు ఆచరించాలని దేవుడు వాటి యెడల స్పష్టమైన వివరణ కలిగియున్నాడని వారికి ప్రకటించవలసినదిగా మోషేతో దేవుడు సెలవిచ్చాడు. 34 వ వచనంలో దేవుడు మోషేతో ఈ విధంగా సెలవిస్తున్నాడు ''నీవు ఇశ్రాయేలీయులతో ఇట్లనుము - ఈ ఏడవ నెల పదునైదవ దినము మొదలుకొని ఏడు దినముల వరకు యెహోవాకు పర్ణశాల పండుగను జరపవలెను. మంచిది, 15 అనగా విశ్రాంతి, 7 అనగా పరిపూర్ణత. దేవుడు ఐగుప్తీయుల బానిసత్వము నుండి తీసుకువచ్చిన ఇశ్రేయేలీయుల 12 గోత్రములనుండి 3 మిలియన్ల ప్రజలు ఒకే చోట చేరుకొని ఈ పండుగను ఆచరించాలి. ఏ ఒక్కరూ కూడా పనిచేయరాదు, ప్రతి ఒక్కరు విశ్రాంతిగా ఉండాలి.

ఏడు దినములు కూడా వారు దేవుని గుర్తించి, దేవునికి పూర్తి అటెన్షన్ ఇవ్వాలి. వారు ఇష్టపడినా ఇష్టపడకపోయినా, దేవుని స్తుతిస్తూ సంతోషంగా ఉండాలి. ఏడు దినములు కూడా పగలు రాత్రి దేవుని ఆరాధించాలి. అన్ని పండుగల కంటె ఇది చాలా ఆనందకరమైన పండుగ. ఏడు దినములు, ఎవ్వరూ కూడా చింత కలిగినవారై తమ సమస్యలు , పరిస్థితులు గురించి మాట్లాడుకోరాదు. ఏడు దినములు, వారిలో ఎవ్వరూ కూడా ఈ లోక సంబంధమైన సంగతులు, ఉద్యోగాలు, కుటుంబాలు గురించి ఆలోచించకూడదు. **సణుగుట గాని వివాదం చేయుట గాని చేయకూడదు. ఏడు దినములు, ఎవ్వరూ కూడా స్వార్ధముతో నింప బడకూడదు. ఏడు దినములు కూడా దేవునిలో ఉండాలి.** దీనిని మీరు ఊహించగలరా?

“యేసుక్రీస్తు పర్ణశాలల పండుగ యొక్క నెరవేర్పు'' అని దేవుడు మాకు తెలియచేశాడు. ఆయన దర్శనం కూడా ఇచ్చాడు, దానిలో ఇద్దరు దొంగలు సిలువకు వ్రేలాడుట మేము చూశాము. ఒక మర్గాన్ని కూడా చూశాము (ఆ మార్గము యేసుక్రీస్తు) ఆకాశములలో ఒక సిలువ వ్రేలాడుట చూశాము. మరియు ఆయన చెప్పాడు, “యేసుక్రీస్తు సిలువలో మరణించి నప్పుడు మానవునిలో పర్ణశాలల పండుగ నెరవేర్పు ప్రారంభం అవుతుంది''. పర్ణశాలల పండుగ సమయంలో ఇశ్రాయేలీయులు వారి పనులన్నిటి నుండి విశ్రమించాలి. ప్రజలందరూ చిన్న చిన్న బూత్‌లలో నివసించాలి. అనగా దేవుడే దిగివచ్చి మానవునిలో తనకు తానుగా పర్ణశాలగా ఉంటాడు అనడానికి సాదృశ్యముగా ఉంది. క్రీస్తు ద్వారా యేమి సిద్ధబాటు చేయబడుతుందో దానికి సాదృశ్యముగా ఉంది. మీరు దేవుని ఆలయమై యున్నారు. యేసుక్రీస్తు కలువరి సిలువలో మరణించినప్పుడు, ఒక దొంగను కూడా ఆయనతో పాటు పరదైసుకు తీసుకు వెళ్లినట్లుగా ఆత్మలో మేము చూశాము. ఆ దొంగను గుడారాల పండుగలోనికి తీసుకు వెళ్లాడు, తిరిగి పునరుత్థానములో తీసుకు వస్తాడు. ఈ పండుగ దేవునితో ఏకత్వములోనికి తిరిగి తీసుకుని వెళుతుంది. దేవునితో ప్రేమ వ్యవహార సంబంధంలోనికి తీసుకుని వెళుతుంది. **ఈ పండుగ దేవుడే సమస్తము అనే స్థితికి తీసుకుని వెళుతుంది. ఎందుకనగా నీ జీవితములోని ప్రతి పరిస్థితిలోను ఆయనే సమస్తమునై యున్నాడు అనే విషయాన్ని నీవు గ్రహించగలుగుతావు. ఈ లోక సంబంధమైన పరిస్థితులన్నిటిని, నీ మనస్సులో నీవు ఆరాధిస్తున్న విగ్రహాలన్నిటిని మరచిపోయి దేవుని నీ పూర్ణ హృదయముతో ఆరాధిస్తావు.** ఈ సమయములో లోక సంబంధమైన మనస్సు మరియు స్వార్ధము అంతమవును. ఔను, నీ దిన దిన జీవితంలో కొన్ని ఖచ్చితమైన విషయాలను నీవు చేయవలసి ఉన్నది. కాని ఈ పండుగ నీలో ఒక భాగమై యుండును. నీ జీవితంలోని ప్రతి పరిస్థితిలోను దేవుని గుర్తిం చగలుగుట, స్తుతి, ఆరాధన నీ జీవిత విధానముగా మారిపోవును. ఇదే

పర్ణశాలల పండుగ. ఇది మన జీవితంలోను, ఇశ్రాయేలీయుల జీవితంలోను సూచించబడింది. కాని ఇశ్రాయేలీయులు పరిశుద్ధాత్మ లేకుండా దీనిని ఆచరించారని దేవునికి తెలుసు.

**నీ మనస్సులో ఉన్న ఆలోచనలతో దేవుడు డీల్ చేస్తున్నాడు ఎందుకనగా నిన్ను దేవుని నుండి దూరం చేసేది నీ ఆలోచనే**. పాపము ఆలోచన నుండే వచ్చును. భయము, అనుమానము, అపనమ్మిక అనేవి ఆలోచనలే. ఈ లోక సంబంధమైన మనస్సు క్రీస్తు మనస్సుకు వ్యతిరేకమైనటువంటి ఆలోచనలు, రీజనింగ్‌తో తయారు చేయబడును. పంచేంద్రియాల నుండి వచ్చేటటువంటి అనుభూతులు, ఉద్రేకాలు, ఆలోచనల ఆధారంగానే నిర్ణయాలు చేయబడతాయి. ఈ నిర్ణయాలు దేవుని నుండి నిన్ను వేరుచేస్తాయి. కొన్ని సార్లు దేవుని కంటె ఎక్కువగా మన ఆలోచనలకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తాము లేదా ఆరాధిస్తాము. నేను యేమి చెప్పుచున్నానో దానిని మీరు అర్థం చేసుకుంటున్నారా? కొన్ని సార్లు మన ఆలోచనల చేత పట్టబడి దేవుని వైపు దృష్టిని కోల్పోతాము. ఈ పర్ణశాలల పండుగ దేవుని వైపు దృష్టిని కోల్పోకుండునట్లు చేయును. దర్శనములో మేము చూసిన తరువాత విషయము యేమనగా పర్ణశాలల పండుగ. నేను దీని గురించి చాలా స్పష్టముగా విన్నాను. తండ్రి నాతో చెప్పినదేమనగా, జాయిసీ, పర్ణశాలల పండుగ నీవే. పర్ణశాలల పండుగ పరిపూర్ణంగా నీలో నెరవేర్చబడినప్పుడు, ప్రతి దినము నీ జీవితంలో దానిని నీవు అనుభవిస్తావు. ( దీని అర్థం యేమిటో మనం కొద్ది సేపటిలో తెలుసుకుందాం). పర్ణశాలల పండుగ దేవుని కుమారులలో పూర్తిగా నెరవేర్చ బడినప్పుడు అది దేవుని ప్రభావము యొక్క బహిరంగ ప్రత్యక్షత అవుతుంది. ఈ పండుగ కారణంగా దేవుని మహిమ ప్రసరించును. ఈ పండుగ నుండి దేవుని రాజ్యము యొక్క ప్రత్యక్షత వెదజల్లబడును. ఈ పండుగ నీతి, సమాధానము, పరిశుద్ధాత్మ యందలి ఆనందమునై యున్నది. నీవు అన్ని సమయముల యందు పరిశుద్ధాత్మలో(క్రీస్తు మనస్సు) నడుచుట మొదలు పెట్టినప్పుడు, నీవు పర్ణశాలల పండుగలో నడుస్తున్నావు. ప్రభువు నాతో చెప్పినదేమనగా ఈ పండుగ నీలో నెరవేర్చబడినప్పుడు, అక్కడ దేవుని మహిమ ప్రత్యక్షత ఉంటుంది. ఇది జరిగినప్పుడు ప్రపంచంలోని అన్ని దేశాల వారు పర్ణశాలల పండుగ దగ్గరకు వస్తారు. మిగిలిన ఆరు పండుగల యొద్దకు వారు రారు కాని వారు ఈ పండుగ యొద్దకు వస్తారు. నీలో పర్ణశాలల పండుగ పరిపూర్ణమగుట అనగా యేమిటో నేను నీకు వివరిస్తాను.

నెహెమ్యా ఎనిమిదవ అధ్యాయానికి నీవు వెళ్లినట్లయితే, అక్కడ గొప్ప సేకరణ జరగబోతోంది. ఈ పర్ణశాలల పండుగకు దేవుడు మరల ఇశ్రాయేలీయులను సేకరించడం మొదలు పెట్టాడు. మరొక సారి ఇది 7 వ నెల 15 వ రోజున రావడం, ఎందుకనగా ఇది దేవుని విశ్రాంతి, సమాధానమును గురించి మాట్లాడుచున్నది. మన స్వంత పనులను, ఈ లోక సంబంధమైన విషయాలను గురించిన ఆందోళనను మానుకోవాలి అనే దాని గురించి ఈ పండుగ మాట్లాడుచున్నది. ఇశ్రాయేలీయులు తమ పూర్ణ దృష్టిని దేవునిపై ఉంచి దేవుని గుర్తించవలసిన సమయం ఇది. నీ కొరకు, నా కొరకు కూడా ఈ పండుగ మాట్లాడుచున్నదేమనగా మనలో ప్రతి ఆలోచన క్రీస్తు యొక్క విధేయతలోనికి తీసుకుని వచ్చే సమయం గురించి మాట్లాడు చున్నది. అక్కడ ప్రతి శక్తివంతమైన పరిస్థితి కూడా విరిచివేయబడుతుంది (ఇక మనసులో కంచుకోట లాంటి పరిస్థితులు ఉండనే ఉండవు). స్తుతి ఆరాధనతో కూడిన జీవిత వైఖరి తప్ప మరేమియు ఉండదు. దేవుని మహిమ బహిరంగంగా ప్రత్యక్షపరచ బడును. నెహెమ్యా గ్రంథము 8 వ అధ్యాయములో 2 విషయాలు నన్ను నిజంగా నిలువబెట్టాయి. మొదటిగా 1 వ వచనంలో ఈ విధంగా

చెప్పబడింది, **''అప్పుడు జనులందరును ఏక మనస్కులై, నీటి గుమ్మము ఎదుట నున్న మైదానము వద్దకు వచ్చి - యెహోవా ఇశ్రాయేలీయులకు ఆజ్ఞాపించిన మోషే ధర్మశాస్త్ర గ్రంధమును తెమ్మని ఎజ్రా అను శాస్త్రితో చెప్పగా** (ఇప్పుడు దీనిలో చాలా ఉంది).

ప్రజలందరూ ఏకమనస్కులుగా కూడి వచ్చారు. అక్కడ నీటి గుమ్మము ఉందని కూడా చెప్పబడింది. యోహాను సువార్త 7 వ అధ్యాయములో ఆ సమయంలో ప్రజలు ఈ పండుగను జరుపుకుంటున్నారు. ఆ సమయంలో యేసు ఆ చోటికి వెళ్లలేదు ఎందుకనగా ఆ పండుగ నెరవేర్పు ఆయనే అనే సంగతి ఆయనకు తెలుసు. 37, 38 వచనాలలో యేసు ఈ విధంగా చెప్పియున్నారు, **ఎవడైనను దప్పి గొనిన యెడల నా యొద్దకు వచ్చి దప్పిక తీర్చుకొనవలెను. నాయందు విశ్వాసముంచువాడెవడో లేఖనము చెప్పినట్లు వాని కడుపులోనుండి జీవజలనదులు పారునని బిగ్గరగా చెప్పెను.** ఆ తరువాత అపొస్తలుల కార్యాలు 2:1 కి దేవుడు నా మనస్సును తీసుకువెళ్లాడు **''పెంతెకొస్తు అను పండుగ దినము వచ్చినప్పుడు అందరూ ఒక చోట కూడియుండిరి''.** పేతురు మిగిలిన అపొస్తలులు అందరూ కూడా ఒక చోట కూడియుండిరి. వారందరు ఒకే ఉద్దేశ్యమును కలిగి ఏకమనస్సును కలిగియున్నారు. వారు ఏదో జరుగుట కొరకు కనిపెడుతున్నారు. అక్కడ నూట ఇరవైమంది వ్యక్తులు ఉన్నారు. వారిలో ఒక్కరు కూడా ఆ గదిని విడిచి వెళ్లలేదు. యేసుక్రీస్తు వారికి వాగ్దానము చేసినదానిని తీసుకొనుట కొరకు వారు కనిపెట్టుచున్నారు. పెంతెకోస్తు దినము వచ్చిన తరువాత మానవునిలో పర్ణశాలల పండుగకు ప్రారంభం అవుతుంది. ఎందుకనగా క్రీస్తు వచ్చి మానవునిలో నివసించాడు. వారందరూ ఒకటిగా ఉన్నారు. వారిలో బేదాభిప్రాయాలు లేవు. వారందరు ఒక నూతన వ్యక్తిగా ఉన్నారు. ఆ కాలమున ఆకాశము క్రింద నుండు ప్రతి జనములోనుండి వచ్చిన భక్తిగల యూదులు, ప్రతి మనుష్యుడు తన తన స్వభాషతో మాటలాడుట వినిరి. ఇక్కడ నేను మీకు చెప్పబోయే అంశము యేదనగా యేసుక్రీస్తు అందరిని ఒకటిగా అనగా ఒక్క నూతన పురుషునిగా చేయుట కొరకు ఆయన సిలువకు వెళ్లి అడ్డు గోడను తొలగించాడు. దేవుడు యేసుక్రీస్తు ద్వారా సిలువకు వెళ్లి ప్రతి జాతి బేధమును అనగా అన్యుల నుండి యూదుల వరకు ఉన్న ప్రతి బేధమును తొలగించాడు. ఎఫెసీయులకు వ్రాసిన పత్రిక 2 వ అధ్యాయము 12 నుండి 18 వరకు మీరు చదివినట్లయితే, **ఆ కాలమందు ఇశ్రాయేలుతో సహ పౌరులు కాక, పరదేశులును, వాగ్దాన నిబంధనలు లేని పరజనులును, నిరీక్షణ లేనివారును, లోకమందు దేవుడు లేనివారునై యుండి, క్రీస్తుకు దూరస్థులై యుంటిరని జ్ఞాపకము చేసుకొనుడి. అయినను, మునుపు దూరస్థులైన మీరు ఇప్పుడు క్రీస్తు యేసునందు క్రీస్తు రక్తము వలన సమీపస్థులైయున్నారు. ఆయన మన సమాధానమైయుండి మీకును మాకును ఉండిన ద్వేషమును, అనగా విధి రూపకమైన ఆజ్ఞలు గల ధర్మశాస్త్రమును తన శరీరమందు కొట్టివేయుట చేత మధ్యగోడను పడగొట్టి, మన ఉభయులను ఏకము చేసెను. ఇట్లు సంధి చేయుచు, ఈ యిద్దరిని తనయందు ఒక్క నూతన పురుషునిగా సృజించి, తన సిలువ వలన ఆ ద్వేషమును సంహరించి, దానిద్వారా వీరిద్దరిని ఏక శరీరముగా చేసి, దేవునితో సమాధాన పరచవలెనని ఈలాగు చేసెను గనుక, ఆయనయే మనకు సమాధానకారకుడై యున్నాడు. మరియు ఆయన వచ్చి దూరస్థులైన మీకు సమీపస్థులైన వారికిని సమాధాన సువార్తను ప్రకటించెను. ఆయన ద్వారానే మనము ఉభయులము ఒక్క**

**ఆత్మయందు తండ్రి సన్నిధికి చేరగలుగుచున్నాము.** యేసుక్రీస్తు చెప్పుచున్నదేమనగా, ఈ పండుగలో పాలిభాగస్థులైన తరువాత వారు యూదులు అన్యులు అని ఆలోచించవలసిన పనిలేదు. స్త్రీ, పురుష బేధములేదు, జాతి, రంగు బేధము లేదు. ఈ బేధములన్నియు ఆయన తీసివేసాడు. **ఈ పండుగలో మనమందరము ఒక్కటే. ఎవరి గురించి అతిశయించవలసిన పనిలేదు.** పేతురు పెంతెకోస్తు అనుభవాన్ని కలిగియున్నప్పటికి, దేవుడు యేమి చెప్పుచున్నాడో దానిని అర్థం చేసుకోలేకపోయాడు. దేవుడు ఇచ్చిన వాగ్దానాలన్ని యూదుల కొరకే అనుకున్నాడు అందుచేతనే మొదట అన్యులకు పరిచర్య చేయలేదు. అన్యులకు పరిచర్య చేయలేదు ఎందుకనగా వారు అపరిశుద్ధులు అని అతడు తలంచాడు. ప్రాథమికంగా చర్చిల్లో కూడా ఇదే జరుగుచున్నది. వారు తమ్మును తాము విభజించుకొని, నేను ఈ విధానమును నమ్మియున్నాను, నీవు ఇది నమ్మకపోయినట్లయితే, నేను నీతో సహవాసము చేయను. నేను యేమి చెప్పుచున్నానో మీకు అర్థం అవుతుందా? అన్ని మతపరమైన సిద్ధాంతాలు కూడా వాటి బేధాలను కలిగి ఉన్నాయి. ప్రజలు ఒకరితో ఒకరు మాట్లాడుకోరు ఎందుకంటే వారి మనసుల్లో అతిశయముంది. పర్ణశాలల పండుగ దగ్గర ఈ బేధాలు యేమీ ఉండవు. అపొస్తలుల కార్యాలు 10 వ అధ్యాయము చదివినట్లయితే, పేతురు ప్రార్థన చేయడానికి మేడపైకి వెళతాడు. ఇక్కడ పేతురు ఆత్మలో పరవశుడైయ్యాడు అని చెప్పబడింది. 11 నుండి 16 వచనాలు **"ఆకాశము తెరువబడుటయు, నాలుగు చెంగులు పట్టి దింపబడిన పెద్ద దుప్పటి వంటి యొక విధమైన పాత్ర భూమిమీదికి దిగివచ్చుటయు చూచెను. అందులో భూమియందుండు నకల విధములైన చతుష్పాద జంతువులును, ప్రాకు పురుగులును ఆకాశ పక్షులును ఉండెను. అప్పుడు పేతురూ నీవు లేచి చంపుకొని తినుమని ఒక శబ్దము అతనికి వినపడెను. అయితే పేతురు వద్దు ప్రభువా, నిషిద్ధమైనది అపవిత్రమైనది ఏదైనను నేనెన్నడైనను తినలేదని చెప్పగా, దేవుడు పవిత్రము చేసినవాటిని నీవు నిషిద్ధమైన వాటినిగా ఎంచవద్దని మరల రెండవ మారు ఆ శబ్దము అతనికి వినబడెను. ఈలాగు ముమ్మారు జరిగెను. వెంటనే ఆ పాత్ర ఆకాశమునకెత్తబడెను.** ఆ పాత్ర యేసు సిలువపై మరణించి సమస్త మానవాళి పాపములను క్షమించిన యేసుక్రీస్తు యొక్క నీతికి సాదృశ్యముగా ఉన్నది. కాని పేతురు నిషిద్ధమైనది(అపవిత్రమైన మనుష్యులు) నేను తినను అంటున్నాడు. మరొక మాటలో చెప్పాలంటే, నేను వారికొరకు యేమియు చేయలేను. వారు అపవిత్రులు, వారు నావంటి వారు కాదు దేవా, నేను నమ్మినట్లు వారు నమ్మరు అంటున్నాడు. కాని దేవుడు పేతురుతో క్రొత్త విషయాన్ని చెప్తున్నాడు. **దేవుడు పవిత్రపరచిన వాటిని నిషిద్ధమైనదిగా ఎంచకూడదు** అని చెప్పాడు. దేవుడు చెప్తున్నాడు, ఎవ్వరినీ కూడా అపవిత్రులు అని పిలువ వద్దు. నేను సిలువమీద మరణించినప్పుడు అందరి పాపములు క్షమించియున్నాను. అందరిని పవిత్రపరచాను. ఇక మీమధ్య బేధములు లేవు. నేను మిమ్ములనందరిని ఒకే విధంగా చూస్తున్నాను. **నా నీతి చేత మిమ్ములనందరిని కప్పియున్నాను కాని వారింకను తెలుసుకొనలేదు.** నీవు బయట వీధిలో నడుస్తున్నప్పుడు ఆల్కాహాలుకు బానిస అయిన వ్యక్తిని నీవు చూసినట్లయితే అతడు తన ఆలోచనలలో అపవిత్రుడు, తను చేసే పనులలో అపవిత్రుడు. కాని దేవుడు అతనికొరకు సిలువ మీద కార్చిన రక్తాన్ని మాత్రమే చూస్తాడు. అతనిని త్రాగుబోతుగా నీవు చూసినంతకాలం అతనికి దేవుని ప్రేమ నీ నుండి ప్రవహించదు. నీ యెదురుగా ఒక ముస్లిం ఉన్నప్పుడు అతనిని ముస్లింగా

నీవు చూసినంతకాలం, నీ ద్వారా దేవుని ప్రేమను నీవు అతనికి అందించలేవు. అన్ని జాతుల వారి కొరకు క్రీస్తు సిలువకు వెళ్లాడు అనే విషయాన్ని నీవు అర్ధం చేసుకోవాలి. ప్రతి వ్యక్తి కొరకు ఆయన సిలువకు వెళ్లాడు, వారు ఏ దేశంలో ఉన్న వారైనా సరే వారందరిని దేవుడు ప్రేమిస్తున్నాడు. ఈ వ్యక్తులను చూచినప్పుడు వారు ఇంకా పర్ణశాలల పండుగలోనికి రాలేదు అనే విషయాన్ని నీవు అర్ధం చేసుకోవాలి. వారు ఈ పర్ణశాలల పండుగ యొద్దకు వచ్చినప్పుడు వారి జీవితాలలో దేవుని గుర్తించ గలుగుతారు. దేవుని కుమారులలో ఈ పర్ణశాలల పండుగ నెరవేర్చబడాలంటే యేమి చేయాలి? నీలో ఉన్న క్రీస్తు మనస్సును నీవు పూర్తిగా అవగాహన చేసుకుని ఆయనను గుర్తించి ఆయన ఆత్మలో నడుస్తూ అభివృద్ధి చెందాలి. ఇలా చేసినప్పుడు నీ మనస్సు రూపాంతరం చెందుతుంది. నీ పరిస్థితుల యెడల నీవు కలిగియున్న వైఖరి మారుతుంది మరియు ప్రతిదానిలోను నీవు దేవుని గుర్తించ గలుగుతావు. నీవు ఏ పరిస్థితుల గుండా వెళుతున్నప్పటికి దేవుని స్తుతించే అవగాహనలోనికి నీవు వెళ్లగలుగుతావు. నీ జీవితంలో యేమి జరుగుచున్నప్పటికి సణుగుట మరియు ఫిర్యాదు చేయుట మాని ఆయనను స్తుతించుట నేర్చుకుంటావు. 1 థెస్సలోనీకయులకు 5:18 లో ఈ విధంగా చెప్పబడింది, **"ప్రతి విషయమునందును కృతజ్ఞతా స్తుతులు చెల్లించుడి. ఈలాగు చేయుట యేసుక్రీస్తు నందు మీ విషయములో దేవుని చిత్తము".** కీర్తనలు 84:7 చదివినట్లయితే, **"వారు నానాటికి బలాభివృద్ధి నొందుచు ప్రయాణము చేయుదురు వారిలో ప్రతివాడును సీయోనులో దేవుని సన్నిధిలో కనబడును".** ఎందుకు వారు బలాభివృద్ధి నొందుతారు? ఎందుకనగా వారికెదురవుతున్న ప్రతి సంఘటనను కూడా అందమైనవిగా చూచుట వారు నేర్చుకుని దేవుని స్తుతించుట నేర్చుకున్నారు. దేవుడు మన వైఖరితో డీల్ చేస్తున్నాడు. 7 రోజులు దేవుని స్తుతించిన తరువాత ఇశ్రాయేలీయుల విషయంలో కూడా ఇదే చేశాడు. ఆనందకరమైన వాతావరణ ములోనికి దేవుడు వారిని తీసుకు రావడానికి ప్రయత్నించాడు. దేవుడు పరిశుద్ధాత్మను ఇవ్వడానికి కారణం యేమనగా నీవు ఆత్మలో నడిచే సామర్ధ్యం కలిగి ఉండడానికి. దేవుని రాజ్యాన్ని నీకు ఇవ్వడానికి గల కారణం ప్రతి దినము నీకు పండుగ దినం కావడం కొరకు. ప్రతీ రోజు సీయోనులో మేల్కొనడానికి, ప్రతీ రోజూ పండుగ జరుపుకొనడాకి. మంచిది సీయోనులో మేల్కొనడం అనగా అర్ధం యేమిటి? దాని అర్ధం దేవుని సన్నిధిలో మేల్కొనడం. దేవుని కొరకు ఆలోచిస్తూ మేల్కొనడం. నీ జాబ్ గురించి కాని, నీ బాంధవ్యాలను గురించి కాని, నీ పరిస్థితులను గురించి కాని లేదా నీ సమస్యలను గురించి గాని ఆలోచిసస్తూ నీవు మేల్కొనలేవు, నీవు దేవుని గురించే ఆలోచిస్తూ లేస్తావు. ఈ పండుగ నిజంగా నీలో పనిచేస్తున్నట్లుగా నీవు ఎలా చెప్పగలవు అంటే, నీ మనస్సులో ఏ ఆలోచనతో నీవు మేల్కొంటున్నావో దానిని బట్టి చెప్పగలవు.

దేవుడు భూమి మీద ఒక నూతన వ్యక్తిని సృష్టిస్తున్నాడు. ఆకాశ మందున్నవే గాని, భూమి యందున్న వేగాని, భూమి క్రింద ఉన్నవే గాని సమస్తమును ఆయన యెదుట వంగి ఆయనను ప్రభువుగా ఆరాధించెదరు. ఆయనే సమస్తము, ఆయనలోనే సమస్తము ఉందని అందరు గుర్తించునట్లు ఆయన చేసస్తూ ఉన్నాడు, చేస్తూనే ఉన్నాడు మరియు దానిని ఆయన కొనసాగిసస్తూ ఉంటాడు.

**దేవుని కుమారులు ఈ పర్ణశాలల పండుగలో నడవడం మొదలు పెట్టారు. వారిలో ఒకరి యెడల ఒకరు కలిగియున్న బేధాలను, ఆలోచనలను ప్రక్కన పెట్టవలసి యుంది. మనలో నుండి దేవుని ప్రేమ స్వేచ్ఛగా ఒకరి నుండి వేరొకరికి ప్రవహించునట్లుగా**

**మనము అనుమతించాలి. దేవుని కొరకు ఒకే ఉద్దేశ్యముతో దేవునిలో మనము నడవాలి. మన జీవితంలోని ప్రతి యేరియాలోను దేవుని గుర్తిస్తూ, దేవుని రాజ్యంలో మన పూర్ణ హృదయాన్ని ఉంచాలి. మనం చేసే ప్రతి దానిలోను దేవుని మొదట పెట్టుకోవాలి. క్రీస్తు మనస్సులో, దేవుని చిత్తము ప్రకారము చేయక పోయినట్లయితే, మనం చేసే దానిలో సమాధానము ఉండదు, సంతోషము ఉండదు, జీవముండదు. ఇది అంత సులభమైనది.**

కొన్ని కారణాల కొరకు మన చుట్టూ ఉన్న పరిస్థితులు, కుటుంబము, స్నేహితుల కారణంగా ప్రక్కకు లాగబడుతున్నట్లుగా కనిపిస్తుంది. ఇది ఒక ఆలోచనతో మొదలౌతుంది, ఇది నీవు తెలుసుకొనే ముందు, దేవునితో సంబంధములేని మరొక దానిమీద నీ మనస్సు శ్రద్ధ వహించును. దానితో నీవు దేవుని మనస్సులో నుండి బయటకు వచ్చి లోక సంబంధమైన మనస్సుకు తిరిగి వెళ్లి, మరణానికి, నరకానికి నడిపించ బడతావు. దేవుడు కంసాలివాడు. నీ మనస్సులో యేమి ఉందో దానిని చూపించడానికి నిన్ను అగ్నిలో వేస్తాడు. నీ ఉపచేతనంలో అణచివేయబడిన ఆలోచనలను కూడా ఆయన ఉపరితలం మీదకు తీసుకు వచ్చి వాటితో ఆయన డీల్ చేస్తాడు. జీవితం మంచిగా ఉండి, ప్రతీది సజావుగా జరుగుచున్నప్పుడు మీరు ఈ విషయాలను చూడలేరు. కాని మిమ్ములను ఎప్పుడు అగ్నిలో ఉంచాలో దేవునికి తెలుసు, అగ్నిలో ఉంచడం ద్వారా మీలో ఉన్న దేవునికి వ్యతిరేకమైన వాటిని మీరు చూడగలుగునట్లుగా చేస్తాడు. నీ మనస్సులో నరకాన్ని నీవు అనుభవిస్తున్నప్పుడు నీవు వాటిని విడిచి పెట్టడానికి సిద్ధమవుతావు. అప్పుడు దేవుడు వాటిని దహించి వేస్తాడు. నీ జీవితంలో ప్రతి ఏరియాలో ఉన్న ప్రతి ఆలోచన( అది ఏ ఆలోచనయైనా సరే) క్రీస్తుకు లోబడి డీల్ చెయ్యబడును.

కొన్నిసార్లు దేవుడు కొంతమంది వ్యక్తులను దర్శించి, వారి మనసులో ఉన్న ఆలోచనలతో డీల్ చెయ్యాలనుకున్నప్పుడు వారు ఆయనకు అవకాశము ఇవ్వకపోవడం మీరు చూడవచ్చు. వారు దేవునికి లోబడకుండా వారి కోరికలను అనుసరించి నడిచేవారుగా ఉండి నాశనాన్ని తెచ్చుకొనేవారుగా ఉన్నారు ఎందుకనగా వారు శరీర సంబంధమైన మనస్సుకు తిరిగి వెళ్ళారు కాబట్టి. వారి ఆత్మ సంబంధమైన మరణం ప్రారంభమౌతుంది. నేను యేమి చెప్పుచున్నానో మీరు అర్ధం చేసుకుంటున్నారా? మీరు అర్ధం చేసుకోవాలని దేవుడు ప్రయత్ని స్తున్నాడు. **పర్ణశాలల పండుగ నెరవేర్పు మొదట దేవుని కుమారులలో జరగాలి.** దేవుడు నీ ఆలోచనా విధానాన్ని మార్చడం ఇప్పటికే మొదలైంది. ఈ పర్ణశాలల పండుక నీలో జరుగునట్లు నీవు దేవునికి అవకాశం ఇవ్వాలి. ఈ పండుగ దేవునితో ప్రేమ వ్యవహారం లాంటిది కావున ఈ పండుగను సెలెబ్రేట్ చేసుకుంటూ ఆనందించు. ఆయన సన్నిధిలో ఎల్లప్పుడు సంతోషం ఉంది. ఈ పండుగ నీలో నెరవేర్చబడినప్పుడు అన్ని దేశాల వారు వస్తారు. ఔను, దేవుడు నిన్ను వాడుకుంటున్నాడు అది యే విధంగా అంటే ప్రజలు తమ మనస్సులో నరకాన్ని అనుభవిస్తున్నవారి యొద్దకు వెళ్లి వారిని స్వతంత్రులగా చేయడానికి దేవుడు నిన్ను వాడుకుంటున్నాడు( అది అంత సరదా విషయమేమీ కాదు) కాని దేవుడే నీ ద్వారా ఈ పనిని జరిగిస్తున్నాడు. దేవుని ప్రేమ నరకములోనికి వెళ్లి మిక్కిలి అల్పులైన వారిని బయటకు తీసుకుని వచ్చును. దేవునికి ప్రతి ఒక్కరి గురించి తెలుసు. వారు ఎక్కడ ఉన్నారు, వారి మనస్సు ఎక్కడ ఉంది, వారి కోరికలు ఎలా ఉన్నాయి అన్నీ కూడా ఆయనకు తెలుసు. వారి హెచ్చు తగ్గులు ఆయనకు తెలుసు. ఒక్క విషయం కూడా మిస్ కాకుండా అన్నీ ఆయనకు తెలుసు. ఆయన ఎంత గొప్ప దేవుడు! దేవుడు నాతో చెప్పి యున్నాడు **అదేమనగా, పర్ణశాలల పండుగ నా**

**కుమారులలో నెరవేర్చ బడినప్పుడు అన్ని వేళలా క్రీస్తు మనస్సుతో నడవగలుగునట్లుగా వారి మనస్సులు రూపాంతరం పొందునట్లు నేను వారిని మారుస్తాను. అప్పుడు వారు ఎన్నటికి ఆత్మనుండి తొలగిపోరు. ఇక మీరు ఎన్నటికి నా సన్నిధి నుండి బయటకు నడవలేరు ఎందుకనగా నిన్ను మరల బయటకు తీసుకుని వచ్చేది యేదీ కూడా నీలో మిగిల్చ బడలేదు.**

ఇప్పుడు తిరిగి లేవీ కాండము 23 వ అధ్యాయానికి వెళ్లినట్లయితే, ఇక్కడ పరిశుద్ధ పండుగ అని చెప్పబడుతుంది. ఇక్కడ యేడు దినములు గురించి కూడా చెప్పబడింది ( యేడు అనగా పరిపూర్ణతకు గుర్తు) మరియు వారు దహనబలులు తీసుకురావాలని కూడా చెప్పబడింది. రోమా పత్రిక 12:1 లో ఈ విధంగా చెప్పబడింది, " కాబట్టి సహోదరులారా, పరిశుద్ధమును, దేవునికి అనుకూలమునైన సజీవ యాగముగా మీ శరీరములను ఆయనకు సమర్పించుకొనుడని దేవుని వాత్సల్యమును బట్టి మిమ్మును బతిమాలు కొనుచున్నాను. ఈ మధ్యకాలంలో దేవుడు మాకు ఒక దర్శనాన్ని చూపించాడు. ఆ దర్శనంలో అక్కడ భూమి తగులబడుతున్నట్లుగా చూసాము. మాతో దేవుడు చెప్పుచున్నాడు ( ఇదివరకటి వ్యవసాయదారులకు ఈ సూత్రము గురించి బాగా తెలుసు) భూమి మీద క్రొత్తవి ఉత్పత్తి చెందాలంటే ఆ భూమి కాల్చబడాలి. మంచిది, మనము భూమి అయి ఉన్నాము. నీలోను నాలోను దేవుడు అదే చేస్తున్నాడు. దేవుడు నీలో ఆయన పనిని పూర్తి చేసినప్పుడు నీవు దహన బలిగా మారిపోతావు. నిజానికి మేము చూసిన దర్శనంలో దేవుడు దహించవలసిన కొంత భాగము అక్కడ మిగిలిఉంది. ఈ దర్శనము దేనికి సాదృశ్యముగా ఉంది అంటే, దేవుని కుమారులు ఆయన మహిమగల స్వభావంలోనికి మార్చబడుతున్నారు అని చెప్పడానికి సాదృశ్యముగా ఉంది. హబక్కూకు 2:14, **"యేలయనగా సముద్రము జలములతో నిండియున్నట్టు భూమి యెహోవా మహాత్యమును గూర్చిన జ్ఞానముతో నిండియుండును''.** సముద్రము దగ్గర కూర్చుని చూస్తున్నప్పుడు నీళ్లను మాత్రమే చూస్తాము, భూమి అంతా నీళ్లతో కప్పబడి ఉంటుంది. నీ శరీరమంతా 70 శాతం నీళ్లతో చేయబడిందని నీకు తెలుసా?మంచిది, నీరు ఆత్మకు సాదృశ్యముగా ఉంది. ఈ కారణం చేత దేవుడు నిన్ను మరలా ఆత్మలోనికి తీసుకు వస్తున్నాడు. నీవు యేమై ఉన్నావో అది అంతా ఆత్మే. నీ వాస్తవము క్రీస్తే. భూమి నీటితో కప్పబడినట్లుగా దేవుని మాహాత్యముతో కూడిన జ్ఞానము భూమిని కప్పినట్లయితే, భూమిని(సెల్ఫ్‌ని) నీవు ఎన్నటికి చూడవు. దీని అర్ధము, దేవుని ఆత్మతో నీ భూమి (శారీరక మనస్సు) నింపబడినప్పుడు ఆయన మహిమను (స్వభావమును) నీవు కలిగి ఉంటావు. నేను యేమి చెప్పుచున్నానో అర్ధం చేసుకుంటున్నారా? ఇదే తండ్రియైన దేవుడు చేయుచున్నాడు. ఆయన వాక్యము ద్వారా, ఆయన ఆత్మ ద్వారా దీనిని చేస్తున్నాడు. నీ చుట్టు ఉన్న పరిస్థితులు, నీవు బాధపడే విషయాలు ద్వారా ఆయన నిన్ను దహించి, నిన్ను రూపాంతరం చెందించి, **సజీవ యాగముగ నిన్ను నీవు ఆయనకు సమర్పించుకొనేటట్లు** చేస్తాడు. నీవు ఏ పరిస్థితుల గుండా వెళుతున్నావో అవన్నీ కూడా నిన్ను ఆయన స్వరూపములోనికి మార్చుడానికి తీసుకొని రాబడినవే. ఆత్మఫలములు ఫలించే స్థలానికి నీవు తీసుకుని రాబడతావు. ఈ పరిస్థితులన్నీ కూడా నిన్ను పరిపూర్ణతలోనికి నడిపించడానికి తీసుకుని రాబడినవే. రోమా 8:18 లో పౌలు ఈ విధంగా వ్రాస్తున్నాడు, **''మన యెడల ప్రత్యక్షము కాబోవు మహిమ యెదుట ఇప్పటి కాలపు శ్రమలు ఎన్నతగినవి కావని యెంచుచున్నాను''.** నిన్ను దహించడానికి యేమియు మిగిలియుండని స్థితికి వచ్చేంత వరకు ఆయన నిన్ను అగ్నిలో ఉంచుతాడు. హెబ్రీ 12:29 లో **" మన**

**దేవుడు దహించు అగ్నియై యున్నాడు"** అని వ్రాయబడింది.

ఇది పరిశుద్ధ విందు. ఇది నీతియుక్తమైన విందు. దేవుని కుమారులలో ఈ పర్ణశాలల పండుగ నెరవేర్పు జరిగినప్పుడు, ఈ మొత్తం భూమి ఆయన నీతితో నింప బడుతుంది. సృష్టి యావత్తు దేవుని కుమారుల ప్రత్యక్షత కొరకు ఎదురు చూస్తుంది. ఇప్పుడు కొన్ని దేశాలు ఇప్పటికే పర్ణశాలల పండుగ అనుభవాన్ని కలిగియున్నాయి ఎందుకనగా నీవు దేవుని ఆత్మతో నింపబడిన ప్రతి సారి లేపబడతావు. ఎక్కడనుండి లేస్తావు? క్రీస్తు మనస్సుతో లేస్తావు. మంచిది, ఏ విధంగా లేస్తావు? ఆరాధన ద్వారా లేస్తావు. తండ్రితో సహవాసం ద్వారా లేస్తావు. మీరు దేవుని ఆరాధిస్తున్నప్పుడు, మీ మీద మీరు దృష్టి యుంచక, మీ సమస్యలు మరియు మీ పరిస్థితులకు పైగా లేస్తారు. మీరు దేవుని ఆత్మలోనికి వెళ్లిన ప్రతిసారి మీరు ఇతరుల భారాలను కూడా భరిస్తారు. ఆ విధంగా ఇతరుల కొరకు మీరు చూపిస్తున్న ప్రేమ ద్వారా జనములు పర్ణశాలల పండుగకు వస్తారు. యెషయా 60:1-3 వరకు ఈ విధంగా వ్రాయబడింది, **"నీకు వెలుగు వచ్చి యున్నది, లెమ్ము, తేజరిల్లుము, యెహోవా మహిమ నీమీద ఉదయించెను. చూడుము భూమిని చీకటి కమ్ముచున్నది. కటిక చీకటి జనములను కమ్ముచున్నది. యెహోవా నీ మీద ఉదయించు చున్నాడు. ఆయన మహిమ నీమీద కనబడుచున్నది. జనములు నీ వెలుగునకు వచ్చెదరు. రాజులు నీ ఉదయ కాంతికి వచ్చెదరు"**. గతంలో ఈ ప్రజలు వారి మనస్సు యొక్క స్థితిని బట్టి ఈ పండుగకు రాలేకపోయిరి. వారి అవిధేయత మరియు అవివేకము వలన రాలేకపోయారు. వారు చీకటిలో నిద్రించే వారుగా ఉండి దేవుని వెలుగును చూడలేక పోయిరి. లేఖనాలను పరిశీలించినట్లయితే మనుష్యులను దేవుడు చెట్లుగా పిలుస్తున్నాడు. ప్రసంగి 11:3 లో ఈ విధంగా వ్రాయబడి ఉంది, **"మేఘములు వర్షముతో నిండి యుండగా అవి భూమి మీద దాని పోయును; వృక్షము దక్షిణముగా పడినను ఉత్తరముగా పడినను అది పడిన చోటనే ఉండును**. మరొక మాటలో చెప్పాలంటే, ఒక వ్యక్తి అతని మనస్సులో మిగిలి ఉన్న దానిని బట్టి అతను తీవ్ర స్థితిలోనికి వెళ్లినప్పుడు ఆ సమయంలో అతని శరీరం మరణించును. కాని ఇప్పుడు నీ మీద ఉన్న దేవుని మహిమను చూచునట్లుగా దేవుడు వారిని నడిపిస్తున్నాడు. వారు ఈ విందు యొద్దకు వస్తున్నారు. దేవుడు వారిని పర్ణశాలల పండుగకు తీసుకు వస్తున్నాడు ఎందుకనగా అన్ని దేశాలు రావలసి ఉంది. నీవు ఎక్కడికి వెళ్లినా, ప్రజల యొక్క ముఖ కవళికలు వారి యొక్క నిస్పృహలను నీవు చూస్తావు. వారు తరచుగా నిస్పృహకు లోను అవడానికి కారణం వారితో బాటు వారి తరాల భారాన్ని వారు మోస్తున్నారు మరియు వారి తరాలు స్వతంత్రులు అవడానికి వేచి యున్నారు. వారు మీ వెలుగును చూచినప్పుడు, దేవుడు మీ ద్వారా వారిని విడుదల చేసేంత వరకు వారు మీతో పాటు వస్తారు. నేను తలుపు మూయలేను. నేను తాళం వేయడానికి ప్రయత్నించినప్పటికి వారు ఇంకా వస్తారు ఎందుకనగా వారు ఈ విందును కోరుకుంటున్నారు. నీలో దేవుని వెలుగును వారు చూస్తారు. దేవుని ఆనందాన్ని చూస్తారు. క్రీస్తు ప్రేమను చూస్తారు. నీవు యేమి కలిగి యున్నావో దానిని వారు కోరుకొంటున్నారు. చాలా మంది చాలా కాలం నుండి ఎదురు చూస్తున్నారు. కొంతమంది వేల సంవత్సరాల నుండి చీకటిలోను, నరకములోను(వారి మనస్సుల్లో) ఉంటూ ఉన్నారు. ఈ ప్రజలు రావడానికి సిద్ధంగా ఉన్నారు. దృశ్యమైన మరియు అదృశ్యమైన రాజ్యాల్లో - పరలోకము మరియు భూమియందును ఆయన పరిచర్య చేయుచున్నాడు అనే విషయాన్ని నీవు అర్థం చేసుకోవాలి. **దేవునికి పరిమితి లేదు.** ఆయన భూమిని ఆకాశమును కూడా కదిలిస్తున్నాడు. ఆయన

నూతన ఆకాశమును, నూతన భూమిని సృష్టిస్తున్నాడు అని చెప్పబడింది. ఈ దినాలలో ఆయన కుమారుల ద్వారా ఆయన దీనిని చేయుచున్నాడు. దేవుని రాజ్యము నీలోనే ఉంది. **ఆత్మ రాజ్యములో దేవుడు నీ ద్వారా పనిచేస్తాడు. దేవుడు ఒక్కడే సమస్తమును చేస్తున్నాడు. ఆయనే ఆయన సృష్టిని విడిపిస్తాడు అది ఆయన కుమారుల ద్వారా చేస్తున్నాడు.**

నీవు దేవునితో కలిసి పర్ణశాలల పండుగను జరుపు కొంటున్నావు. నీవు బయటకు వెళ్లి ప్రజలను కలుసుకున్నప్పుడు ఈ విందు వారి యొద్దకు పొంగి ప్రవహించును. తరువాత రోజు వారు నిద్రనుండి మంచిగా లేస్తారు. ఎందుకు అలా ఉందో వారికి ఐడియా ఉండదు. కాని వారు దేవుని సన్నిధికి రావడం ద్వారానే ఇలా జరుగుతుంది. దేవుడు నీలో ఉన్నాడు, క్రీస్తు నీలో ఉన్నాడు, నీవు క్రీస్తులో ఉన్నావు. నీవు లేచి తేజరిల్లినట్లయితే, యెహోవా మహిమ నీమీద ఉదయించును మరియు జనములు నీ వెలుగునకు వచ్చెదరు. ఇక్కడ అదే జరుగు చున్నది. జనులు వస్తూ ఉన్నారు. వారి మీద మీ దృష్టిని నిలపాలి ఎందుకనగా వారి మనసుల్లో యేమి ఉందో దానితో డీల్ చెయ్యడానికి దేవుడు ఇష్టపడుచున్నాడు. వారి తరాలనుండి జరుగుచున్నటువంటి అన్ని విషయాలు అనగా ద్వేషము, అసూయ, హత్య మరియు యుద్దము మొదలగు అన్ని విషయాలను ఆయన డీల్ చేస్తున్నాడు. పర్ణశాలల పండుగలో ఒకరి యెదుట ఒకరు సమాధానముతో, ప్రేమతో నిలబడునట్లు చేస్తున్నాడు. యెవరి యెడల మరల ఎప్పుడూ కూడా వారు కోపాన్ని, ద్వేషాన్ని కలిగి యుండలేరు. ఈ పర్ణశాలల పండుగ (జీవనది) నీ నుండి బయటకు ప్రవహిస్తుంది. దేవుని ఆత్మ నీలో నుండి వారి మనసులలోనికి ప్రవహించి, వారు ఆ స్థితిలో ఎందుకు ఉన్నారో తెలియ చేస్తుంది. వారి బేధాలను వదిలి సమాధాన పడే స్థితికి దేవుడు వారిని తీసుకు వస్తాడు. సమాధానముతో వారు దేవుని యొద్దకు తిరిగి వెళతారు. ఈ అనుభవాన్ని మీరు కలిగి యున్నారో లేదో నాకు తెలియదు కాని మనము దేవునిలోనికి వెళ్లి మన ద్వారా దేవుడు జనములకు పరిచర్య చేయడానికి అనుమతించాలి. జనములు ఈ దృశ్య రాజ్యములో (ఈ భూమి మీద) దేవుని రాజ్యాన్ని పొందుటకు, దేవుడు అదృశ్య రాజ్యములో (ఆత్మీయ రాజ్యములో) మార్గాన్ని సిద్ధపరుస్తున్నాడు. జీవగ్రంధాన్ని తెరచినప్పుడు జరిగే గ్రాండ్ ఫైనల్ కొరకు దేవుడు జనములను సిద్ధపరుస్తున్నాడు. భూమి మీద ఆయన రాజ్యములో ఆయన సంపూర్ణ మహిమను కనపరచడం కొరకు ఆయన సిద్ధపడుతున్నాడు. ఇప్పుడు నెహెమ్యా గ్రంధము 8 వ అధ్యాము చదివినట్లయితే, **అప్పుడు జనులందరును ఏకమనస్కులై నీటి గుమ్మము యెదుట నున్న మైదానమునకు వచ్చిరి. అప్పుడు ఎజ్రా వెూషే ధర్మశాస్త్ర గ్రంధమును వారి యొద్దకు తెచ్చెను. అప్పుడు జనులందరు శ్రద్ధతో ఆ గ్రంధములో చదువ బడిన వాటిని వినుచుండిరి. అప్పుడు ఎజ్రా అందరికంటె ఎత్తుగా నిలువబడి జనులందరు చూచు చుండగా గ్రంధమును విప్పెను. విప్పగానే జనులందరూ నిలువబడిరి. ఎజ్రా మహాదేవుడైన యెహోవాను స్తుతింపగా జనులందరూ తమ చేతులెత్తి ఆమేన్ ఆమేన్ అని పలుకుచూ నేలకు ముఖములు వంచుకొని యెహోవాను స్తుతించిరి.** 7 నుండి 12 వచనాలు వరకు చదివినట్లయితే, **"లేవీయులు ధర్మశాస్త్రము యొక్క తాత్ప ర్యమును తెలియ చెప్పిరి. ఇటువలెనే వారు దేవుని గ్రంధమును స్పష్టముగా చదివి వినిపించి, జనులు బాగుగా గ్రహించునట్లు దానికి అర్ధము చెప్పిరి. జనులందురు ధర్మశాస్త్ర గ్రంధపు మాటలు విని యేడ్వ మొదలు పెట్టగా అధికారియైన నెహెమ్యాయు, యాజకుడును శాస్త్రియునగు ఎజ్రాయును జనులకు బోధించు లేవీయులును మీరు దుఃఖపడవద్దు, యేడ్వవద్దు,**

**ఈ దినము మీ దేవుడైన యెహోవాకు ప్రతిష్ఠిత దినము అని జనులతో చెప్పిరి. మరియు అతడు వారితో ఇట్లనెను-పదండి, క్రొవ్విన మాంసము భక్షించుడి, మధురమైన దాని పానము చేయుడి. ఇదివరకు తమ కొరకు యేమియు సిద్ధము చేసుకొనని వారికి వంతులు పంపించుడి. యేలయనగా ఈ దినము మన ప్రభువునకు ప్రతిష్ఠిత మాయెను. మీరు దుఃఖపడకుడి, యెహోవాయందు ఆనందించుట వలన మీరు బలమొందుదురు. ఆలాగున లేవీయులు జనులందరిని ఓదార్చి-మీరు దుఃఖము మానుడి, ఇది పరిశుద్ధ దినము, మీరు దుఃఖపడ కూడదని వారితో అనిరి. ఆ తరువాత జనులు తమకు తెలియ జేయబడిన మాటలన్నిటిని గ్రహించి, తినుటకును, త్రాగుటకును లేనివారికి ఫలహారములు పంపించుటకును, సంభ్రమముగా ఉండుటకును ఎవరి యిండ్లకు వారు వెళ్లిరి.** జనులు ధర్మశాస్త్ర గ్రంథపు మాటలు వినినప్పుడు యేడ్వడం మొదలు పెట్టారు ఎందుకనగా ధర్మశాస్త్ర గ్రంథము వారికి తీర్పునిచ్చింది. జీవగ్రంథము పరిచర్య చేయడం మొదలు పెట్టినప్పుడు కూడా ప్రజలు యేడుస్తారు. వారి ఆలోచనలను బట్టి, వారి వైఖరిని బట్టి, వారు చేసిన పనులను బట్టి, విగ్రహారాధనను బట్టి వారి పాపములన్నిటిని ఒప్పుకుంటూ దుఃఖిస్తారు. అయితే వారి దుఃఖము ఆనందకరమైన విందుగా మార్చబడుతుంది. యేసుక్రీస్తు నీ పాపములను గూర్చి ఒప్పింపచేసినప్పుడు నీవు కూడా దుఃఖిస్తావు. మంచిది, దేవుడు రాజులను, యాజకులను మెల్కేసెదెకు క్రమము చొప్పున జనముల యెదుట నిలువబెట్టడానికి సిద్ధపడుచున్నాడు. ఈ ప్రపంచంలో ఉన్న రాజులు, పరిపాలకులందరు మరియు ప్రతి దేశంలోని ప్రజలందరూ వచ్చి వారి యెదుట నిలుబడబోవుచున్నారు. తరువాత జీవగ్రంథము తెరువబడి (ధర్మ శాస్త్ర గ్రంథము కాదు) ప్రతి ఒక్కరికి తీర్పు తీర్చబడును. ఆయన చెప్పే తీర్పును వినడానికి మొత్తం ప్రపంచాన్ని ఆయన సిద్ధపరుస్తున్నాడు. ప్రతి దేశమును, ప్రతి జాతిని, ప్రతి డినామినేషన్‌ను దేవుని రాజ్యమును గురించి వినడానికి దేవుడు సిద్ధపరుస్తున్నాడు. యేసుక్రీస్తు జ్యేష్ఠ పుత్రుడై యుండి మూడున్నర సంవత్సరాలు బోధించాడు. ఇప్పుడు దేవుని రాజ్యమును గురించి బోధించడానికి దేవుడు అనేకమంది కుమారులను లేవనెత్తు చున్నాడు ( మూడున్నర సంవత్సరాలు అయి ఉండవచ్చు లేదా ఎక్కువ కావచ్చు అది తండ్రికే తెలుసు. యేసుక్రీస్తు మనకు మాదిరియై యున్నాడు). సృష్టి యావత్తు సత్యమును గురించి తెలుసుకొనును, ఆ సత్యము వారిని స్వతంత్రులుగా చేయును. జెకర్యా గ్రంథము 14:9 చదివినట్లయితే, **''యెహోవా సర్వలోకమునకు రాజై యుండును. ఆ దినమున యెహోవా ఒక్కడే అనియు, ఆయనకు పేరు ఒక్కటే అనియు తెలియబడును''**. ఇక్కడ **ఏకత్వమును** చూస్తాము. భూమి మీద **దేవుని స్వభావమును** చూస్తాము. ఈ భూమి మీద రెండు స్వభావాలు లేదా ఇద్దరు వ్యక్తులు ఉండబోరు. ఇక ఆదాము స్వభావము ఉండబోదు. ఒక **నూతన వ్యక్తి** మాత్రమే ఉండబోతున్నాడు. 16 వ వచనము నుండి చదివినట్లయితే, **"మరియు యెరూషలేము మీదికి వచ్చిన అన్య జనులలో శేషించిన వారందరును సైన్యముల కధిపతియగు యెహోవాయను రాజును మ్రొక్కుటకును పర్ణశాల పండుగ ఆచరించుటకును ఏటేట వత్తురు''**. ప్రతి జాతి పర్ణశాల పండుగ ఆచరించుటకు వెళతారు. 17 వచనము **''లోకమందుండు కుటుంబము లలో సైన్యముల కధిపతి యగు యెహోవాయను రాజునకు మ్రొక్కుటకై యెరూషలేముకు రాని వారందరి మీద''** (సహజంగా ఉన్న

యెరూషలేమును గురించి ఇక్కడ మాట్లాడుట లేదు. ప్రతి జాతి నూతన యెరూషలేముకు రావలసి ఉంది అనే విషయాన్ని గురించి ఇక్కడ చెప్పబడు చున్నది. నూతన యెరూషలేము అనగా నూతన రాజ్యము) **వర్షము కురువ కుండును.** మరొక మాటలో చెప్పాలంటే, పర్ణశాల పండుగకు రాని వారి మీద వర్షము కురువదు. దాని అర్ధము యేమనగా వారి జీవితాలలో పరిశుద్ధాత్మను అనుభవించ లేరు. 18 వ వచనము **''ఐగుప్తీయుల కుటుంబపు వారు బయులు దేరకయు రాకయు ఉండిన యెడల వారికి వర్షము లేక పోవును, వర్ణశాల పండుగ ఆచరించుటకై రాని అన్యజనులకు తాను నియమించిన తెగులుతో యెహోవా వారిని మొత్తును. 19 వ వచనము "ఐగుప్తీయులకును, వర్ణశాలల పండుగ ఆచరించుటకు రాని అన్యజను లందరికి రాగల శిక్ష ఇదే** (ఈజిప్టు ఈ ప్రపంచానికి, శారీర సంబంధమైన మనస్సు గల వారికిని సాదృశ్యముగా ఉన్నది.

కాబట్టి దేవుని తీర్పుకు లోబడని ప్రతి జనమునకు వర్షము ఉండదు ( వారి మనస్సుల్లో ఉన్నదానితో డీల్ చేసి వారిలో మార్పు తీసుకుని రావడానికి పరిశుద్ధాత్మకు అవకాశము ఉండదు. ఈ లోకం లోనే జీవిస్తూ వారి జీవితాలలో దేవునికి అవకాశము ఇవ్వని వారు ఈ భూమి మీద నుండి తొలగించ బడతారు.

ద్వితీయోపదేశకాండము 32:39 లో దేవుడు ఈ విధంగా చెప్పాడు,**"ఇదిగో నేను నేనే దేవుడను, నేను తప్ప వేరొక దేవుడు లేడు. మృతినొందించు వాడను బ్రతికించు వాడను నేనే, గాయపరచు వాడను స్వస్థపరచు వాడను నేనే. నా చేతిలో నుండి విడిపించు వాడెవడును లేడు''.** జెకర్యా 14 వ అధ్యాయము మిగిలిన వచనాలు చదివినట్లయితే, **''ఆ దినమున గుఱ్ఱముల యొక్క కళ్ళెముల మీద...** మంచిది, మీరు గుఱ్ఱములు అని ఆయన మాట్లాడు చున్నాడు. కళ్ళెములు దేని గురించి చెప్పున్నాయి? **ప్రభువుకు ప్రతిష్ఠితము.** దేవుడు పరిశుద్ధుడు. నేను పరిశుద్ధుడనై యున్న ప్రకారము మీరును పరిశుద్ధులై యుండుడి అని ప్రభువు చెప్పుచున్నాడు. **ఆ దినమున గుఱ్ఱముల యొక్క కళ్ళెముల మీద-యెహోవాకు ప్రతిష్ఠితము అను మాట వ్రాయబడును; యెహోవా మందిరములో ఉన్న పాత్రలు బలిపీఠము యెదుట నున్న పళ్ళెముల వలె ప్రతిష్ఠితములుగా ఎంచబడును.** కావున దేవుడు మిమ్మును గుఱ్ఱములు, పాత్రలు అని పిలుస్తున్నాడు (మీరు దీనిని ధ్యానించ వలసిన అవసరం ఉంది). దేవుని రాజ్యం మీలోనే ఉంది, మీరు ఆయన పాత్రలుగా మారాలి. ఈ పాత్రలు పరిశుద్ధపరచ బడిన పాత్రలు. మీ ద్వారా ప్రజలు శుద్ధి చేయబడ వలసి ఉంది. నీతి సమాధానమను పరిచర్య జరిగించడానికి మెల్కీసెదెకు యాజకత్వము ద్వారా జీవ నది ప్రవహించును. ఈ జీవనది నుండి వారు శుద్ధి చేయబడతారు. ఇక శారీరక మనస్సు కలిగిన మానవుడు ఉండడు, ఆదాము ఇక ఉండడు, ఒక నూతన పురుషుడు మాత్రమే ఉండును. అన్ని దేశాలు ఒకే ఒప్పందాన్ని కలిగి ఉంటాయి. ఎవరి మనస్సుల్లోను కూడా బేధాలు, అసూయలు ఉండవు. దేవుని చిత్తాన్ని నెరవేర్చాలనే ఒకే ఉద్దేశ్యాన్ని కలిగి దేవుని రాజ్యంలో అందరూ ఒకటిగా కలిసి పనిచేస్తారు. ప్రతి ఒక్కరూ ప్రభువును ఆరాధిస్తారు, వారి జీవితాలలో ప్రభువే ప్రధాన స్థానాన్ని కలిగి ఉంటారు. ప్రతి ఒక్కరూ యేసుక్రీస్తు పోలికలోనికి మార్చ బడతారు. **''యెరూషలేము నందును, యూదా దేశమందును ఉన్న పాత్రలన్నియు సైన్యముల కధిపతియగు యెహోవాకు ప్రతిష్ఠితములగును; బలి పశువులను వధించు వారందరును వాటిలో కావలసిన వాటిని తీసుకుని వాటిలో వండు కొందురు. ఆ దినమున కనానీయుడు ఇకను సైన్యముల కధిపతియగు యెహోవా**

**మందిరములో ఉండడు''** ఇక కనానీయుడు యెహోవా మందిరములో ఉండడు అనగా ఆదాము ఇక ఉండడు. శరీరక సంబంధమైన వ్యక్తి ఇక ఉండడు. క్రీస్తు మనస్సు మాత్రమే ఉండును. అన్ని దేశాల వారు వెయ్యి సంవత్సరాల పాటు ఈ పర్ణశాలల పండుగ జరుపు కుంటారు. ఏడు వేల సంవత్సరాలు లేదా ఎల్లప్పుడు అని చెప్పబడకుండా ఎందుకు వెయ్యి సంవత్సరాలు అని చెప్పబడింది? చాలా విషయాలు చెప్పడానికి దేవుడు బైబిల్ లో అంకెలను వాడుకున్నాడు. వెయ్యి సంవత్సరాలు అనగా ప్రభువు మహిమ అని అర్ధం. వెయ్యి సంవత్సరాలు (లేదా దేవుడు ఎంచుకున్న సమయం) ప్రభువు మహిమతో ఈ భూమి నింపబడును, సాతాను బంధింపబడును. వెయ్యి సంవత్సరాల తరువాత మరల అతడు విడిచిపెట్టబడతాడు అని చెప్పబడింది. ఎందుకు అని నేను ప్రభువును అడిగాను. ఆయన చెప్పాడు, ఎందుకనగా కొంతమంది నూతన ప్రజలు దేవుని రాజ్యములోనికి జన్మిస్తారు. వారు పరీక్షంచబడి నిరూపించబడతారు. గోగు మాగోగు అనగా వారి మనస్సులతో డీల్ చెయ్యడానికి పరీక్షించబడతారు. దేవుడు జల్లించేవాడు, ఆయనను పోలి లేని విషయాలను జల్లించివేసి, దహించి వేస్తాడు. పర్ణశాలల పండుగ దేవుని కుమారులలో నెరవేర్చబడి, పొంగి ప్రవహించాలి. భూమి మీద అన్ని జాతుల వారు ఈ పర్ణశాలల పండుగ యొద్దకు వచ్చి జీవ గ్రంధము యెదుట నిలువబడ బోవుచున్నారు. వారు మతము గురించి విన్నారు, ధర్మశాస్త్ర గ్రంధము గురించి విన్నారు కాని జీవగ్రంధమును గురించి వినలేదు. జీవ గ్రంధము దిద్దుబాటును తీసుకుని వచ్చును మరియు ప్రతి ఒక్కరు దేవుని వ్యక్తిగతముగా తెలుసు కొనుటకు కారణమగును. ఆయనతో ప్రేమను కలిగి, ఆయన సహవాసములో నిత్యత్వములో ఉండునట్లు ఆయన వారిని తీసుకొని వచ్చును. ప్రతి దానిలోను దేవుని గుర్తించి ఆరాధించే స్థితికి వారిని తీసుకుని వస్తాడు. వారిలో పర్ణశాల పండుగ నెరవేర్పు జరిగే స్థితికి వారిని తీసుకువస్తాడు, వారిక ఎప్పటికి బయటకు వెళ్లరు. అక్కడ నీరసము ఉండదు, రోగము ఉండదు, మరణము ఉండదు. అక్కడ అసూయ, ద్వేషాలు ఉండవు. అక్కడ దేవుని స్వరూపము మాత్రమే ఉండును. అన్ని జాతుల వారు ఒకే **నూతన పురుషుడు**గా నిలువబడతారు.